విలేకరులు కావలెను
మనవార్త దినపత్రిక లో
పనిచేయుటకు విలేకరులు కావలెను
తెలంగాణ రాష్ట్రంలో అన్ని జిల్లాల వారీగా
స్టాఫ్ రిపోర్టర్స్, మరియు నియోజక వర్గాల
వారిగా మండల స్థాయి రిపోర్టర్లు కావలెను
Cell: 9247819181
8309605189

TITLE Code TEL TEL12230

# మన వార్త

ప్రజాగళానికి అక్షర రూపం

MANA VAARTHA



హైదరాబాద్,కరీంనగర్,పెద్దపల్లి,రాజన్న సిరిసిల్ల,వరంగల్,జగిత్యాల శనివారం 4 జనవరి 2025 పేజీలు : 6 వెల : 2.00

## సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతుల రేట్లు ఒప్పందాన్ని తక్షణమే అమలు చేయాలి





**జనవరి 03బీ హన్మకొండ జిల్లాబీ వరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** సివిల్ సప్లై హమాలీల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం ప్రకారం జీవో విడుదల చేసి పెరిగిన రేట్లు 2024 జనవరి నుంచి సంవత్సరా కాలం ఏరియర్స్ చెల్లించాలని సివిల్ సప్లై కార్మికులు రాష్ట్ర వ్యాప్తంగా సమ్మె చేస్తున్నారు కాబట్టి ప్రభుత్వం తక్షణమే మీరు డిమాండ్లను పరిష్కరించాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అల్ హమాలీ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బొట్ల చక్రపాణి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈరోజు పరకాల సివిల్ సప్లై గోదాం వద్ద కార్మికుల సమ్మె శిబిరాన్ని సందర్శించి ఆయన మాట్లాడారు...హమాలీల వేతన పందాన్ని వెంటనే అమలు చేయకపోవడం తో 2025 జనవరి 1నుండి రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై మరియు జిసిసి హమాలీల కార్మికుల ఎగుమతి దిగుమతి రేట్ల ఒప్పందం 2023 డిసెంబర్ తో ముగిసింది 2024, 2025 నూతన రేట్ల ఒప్పందాన్ని కోసం హమాలీ కార్మిక సంఘాలు ఆధ్వర్యంలో ప్రభుత్వానికి అనేక దఫాలుగా విన్నవించిన నేపథ్యంలో నూతన రేట్లు మరియు ఇతర సమస్యల పరిష్కారానికి 10 నెలల తర్వాత 03-10-2024 న అన్ని కార్మిక సంఘాల సమక్షంలో చర్చలు జరిపి ఎగుమతి దిగుమతి నూతన రేట్లు ప్రస్తుతం ఉన్న 26/- నుండి 29 రూపాలుగా అనగా 3/- రూపాయలు పెంచారు. ఈ పెరిగిన రేట్లు 2024 జనవరి నుండి అమలు చేస్తామని ఏరియాస్ తో సహా చెల్లిస్తామని, మహిళా కార్మికులకు గోధుమల సామర్థ్యాన్ని బట్టి ప్రస్తుతం ఇస్తున్నా వేతనం పైన 1000/-అదనంగా పెంచుతామని, బోనస్ 6,500 నుండి 7500కు,యూనిఫామ్ స్టిచ్చింగ్ చార్జి 1300 నుండి 1600 వరకు, దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్ బాక్స్ కి 800 నుండి 900 వరకు సివిల్ సప్లై హమాలీల వలె జెసిసి హమాలీలకు పిఎఫ్ సౌకర్యం కల్పిస్తామని ఇతర సమస్యల పరిష్కరిస్తామని కమిషనర్ సంబంధిత అధికారులు అంగీకరించడం జరిగింది. పై హామీలన్నీ వారం రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన సివిల్ సప్లై అధికారులు మూడు నెలలు గడిచిన ఒప్పందం ప్రకారం నేటికీ కనీసం జీవో విడుదల చేయలేదు. గత ఒప్పందాల సందర్భంలో చర్చలు జరిగిన తర్వాత జీవో విడుదల చేసి వెంటనే పెరిగిన రేట్ల ప్రకారం ఏరియర్స్ అందించడం జరిగేది. కానీ గత ఒప్పందాలకు భిన్నంగా సంవత్సరం కాలం గడిచిన నేటికి హమాలీల సమస్యల పైన రాష్ట్ర ప్రభుత్వం స్పందించకపోవడం హమాలీలను ఆర్థికపరంగా నష్టపరచడమే తప్ప మరొకటి కాదు అని ఆయన అన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని లేనియెడల ఈ సమయంలో మరింత ఉధృతం చేస్తామని ఆయన ప్రభుత్వాన్ని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో హమాలీ యూనియన్ నాయకులు గడ్డం సురేష్, మచ్చ శంకర్, మచ్చ సందీప్, బొచ్చు కృష్ణ,బొచ్చు బిక్షపతి,జూపాక చంద్రమౌళి, కొమ్ముల మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

## రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఇందూరి మధు కు చిత్రకారుల సన్మానము



**వేములవాడ జనవరి 03 ( మన వార్త ప్రతినిధి)** రుద్రంగి వ్యవసాయ మార్కెట్ కమిటి డైరెక్టర్ గా ఇటీవల ఎన్నికైన శ్రీ ఇందురి మధుకు తెలంగాణ పెయింటింగ్ చిత్రకారుల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో ఘనంగా శాలువతో సన్మానము చేసారు. ఇంకా రానున్న రోజుల్లో మరిన్ని ఉన్నత పదువులు పొందాలని ఇంకా మంచి స్థానంలో ఉండాలని చిత్ర కళాకారులు కోరుతున్నారు ఇట్టి కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షులు : వెంగళ గణేశ్వర్, సీనియర్ చిత్రకారులు గడ్డం కళాసాగర్ , సీనియర్ చిత్రకారులు సర్ధార్ వెంకన్న రాష్ట్ర ప్రచార కార్యదర్శి గజ్జెల సాగర్ లు పాల్గొన్నారు

## సావిత్రి బాయి పూలే మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు



**లక్షెట్టిపేట, జనవరి 3 (మన వార్త రిపోర్టర్ మధు చారి)** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే ఆశయాలను కొనసాగిస్తామని అంబేద్కర్ యువజన సంఘం పట్టణ అధ్యక్షులు తోగరు రాజు అన్నారు. శుక్రవారం పట్టణంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద సావిత్రిబాయి పూలే జయంతిని నాయకులతో కలిసి ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. భారతదేశంలో మొట్టమొదటి సారిగా మహిళలకు, దళితులకు, గిరిజనులకు, వెనకబడిన తరగతులకు అందరికీ విద్య అందించిన మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు అన్నారు. బాలిక విద్య, వితంతు విద్య, కోసం ఎన్నో పాఠశాలల నెలకొల్పిందన్నారు. ఆమె ఆశయాలను కొనసాగించడం కోసం ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు చొప్పదండి రమేష్, బైరం లింగన్న, జిల్లా నాయకులు మాలెం చిన్నన్న, ప్రధాన కార్యదర్శి అల్లంపల్లి రమేష్, చాతరాజు రాజేష్, మామిడి సన్నీ, కండె మొగిలి, అడ్లురి శివ, బానేష్ మేకల, మినుముల వేణు, మంచాల కుమార్, మొగిలి, ప్రదీప్, జోసెఫ్ , చుంచు సతీష్, నవీన్ తరులు పాల్గొన్నారు.

## రాజకీయాలకతీతంగా ఆలయ అభివృద్ధికి కృషి చేయాలి



**జనవరి 03: హన్మకొండ జిల్లాబీ వరకాల మండలం (మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)** పరకాల పట్టణంలోని ప్రముఖ శైవ క్షేత్రం శ్రీ భవాని కుంకుమేశ్వర ఆలయ అభివృద్ధి కోసం ట్రస్టు సభ్యులు రాజకీయాలకతీతంగా కృషి చేయాలని పరకాల శాసనసభ్యుడు రేవూరి ప్రకాశ్ రెడ్డి అన్నారు. శుక్రవారం రోజున నూతనంగా నియమించబడ్డ ట్రస్టు సభ్యులు ఎమ్మెల్యేను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కుంకుమేశ్వర ఆలయ అభివృద్ధి కోసం తన వంతు సహకారాన్ని అందిస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో అలయకమిటి చైర్మన్ కొలుగురి రాజేశ్వరరావు, డైరెక్టర్లులతో పాటు పరకాల పట్టణ అధ్యక్షుడు కొయ్యడా శ్రీనివాస్,సమన్వయ కమిటీ సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి, దార్న.వేణుగోపాల్,ఒంటెరు రామ్మూర్తి,విజయ్,బొచ్చు శ్రీధర్,ఎర్రబెల్లి భాస్కర్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.


## చదువుల తల్లికి పురస్కారం.. అట్టడగు వర్గాలకు చేసిన సత్కారం



**-నవీనయుగ కర్తవ్యపు ఆవిష్కర్త కు పాలాభిషేకం...**
**-పాస్ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్...**

**హన్మకొండ, జనవరి3 (మనవార్త )** చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జన్మదినం మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించి, అట్టడుగు వర్గాల పక్షపాతిగా నిలిచిన రేవంత్ ఆశయాలు అనిర్వచనీయమని పూలే ఆశయ సాధన సమితి (పాస్) రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. శుక్రవారం కాకతీయ విశ్వవిద్యాలయంలోని పూలే ప్రాంగణంలో పూలే ఆశయ సాధన సమితి (పాస్) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సావిత్రిబాయి 194జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ సంగని మల్లేశ్వర్ హాజరై ముందుగా పూలమాలవేసి, జ్ఞాన జ్యోతి కి పుష్పాంజలి ఘటించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... విద్యతోనే వనితకు విముక్తి సాధ్యమన్న సామాజిక సంస్కర్త, ఆధునిక భారత తొలి మహిళా ఉపాధ్యాయురాలు, బహుజన చైతన్య స్ఫూర్తి, చదువుల తల్లి సావిత్రిబాయి పుట్టిన రోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకోవాలని కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం అని, సీఎం రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలాభిషేకం చేశారు. వేల సంవత్సరాల వెతల్తో, వేదనల్తో తెల్లారుతోన్న గరీబు బతుకులు వెనకబడడానికి విద్య లేక పోవడమే కారణమని నాడు మహాత్మా జ్యోతిరావు పూలే తన సతీమణి సావిత్రిబాయి పూలేను మొట్ట మొదటి మహిళా టీచర్ గా తీర్చిదిద్ది, పాఠశాలలు ప్రారంభించారన్నారు. బడుగు, బలహీన వర్గాల జీవితాల్లో విద్యా వెలుగులు నింపినారని తెలిపారు. అదే స్ఫూర్తితో నేడు దశాబ్ద కాలంగా కమ్ముకున్న దట్టమైన చీకట్లని పటాపంచాలు చేస్తూ సీఎం రేవంత్ జ్ఞాన వెలుగులు మోసుకొచ్చిన సావిత్రిబాయి పూలే పుట్టినరోజు మహిళా ఉపాధ్యాయ దినోత్సవం జరుపుకోవాలని నిర్ణయించడం హర్షించదగ్గ విషయం అన్నారు. అదేవిధంగా కామారెడ్డి డిక్లరేషన్ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తే, దామాషా ప్రకారం వివిధ పదవులలో అర్హత గల బడుగులకు అవకాశాలు దక్కుతాయన విశ్వాసాన్ని వ్యక్తం చేశారు. నిస్సందేహంగా సీఎం రేవంత్ నవీనయుగ కర్తవ్యపు ఆవిష్కర్త కు ఎస్సీ, ఎస్టీ, బీసీ మరియు మైనారిటీ కులాలు జీవితాంతం రుణపడి ఉంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాస్ ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి, రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, రాష్ట్ర పాస్ నాయకులు ఆచార్య సురేష్ లాల్, ఆచార్య వెంకయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, డాక్టర్ ఆకుతోట శ్రీనివాస్, డాక్టర్ దడబోయిన శ్రీకాంత్, బొనగాని యాదగిరి గౌడ్, డాక్టర్ వంగాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## స్త్రీ విద్య వ్యాప్తికి కృషి చేసిన ఉద్యమకారిని..



**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):** సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. సావిత్రిబాయి ఫూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల నినిన్నజాతి కులాల నుండి ఒక గొప్ప సంఘ కర్తగా అప్పటి పాలకులను ఎదిరించి దేశానికే వన్నె తెచ్చే విధంగా దేశంలోని తొలి మహిళ ఉపాధ్యాయురాలుగా చరిత్రలో నిలిచినటువంటి ఆ మహనీయురాలి చరిత్రను గుర్తించి రేపటి భవిష్యత్తులో మహిళలకు మార్గదర్శకంగా తన పోరాట పటిమను చూపే గొప్ప యోదురాలనీ అన్నారు.స్త్రీ విద్య వ్యాప్తికి కృషి చేసిన ఉద్యమకారిని,అలాంటి మహోన్నతమైన చరిత కలిగిన మహోన్నత వ్యక్తి జయంతిని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్ర మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా ప్రకటించడం ఆనందకమన్నారు.రాష్ట్ర ప్రభుత్వానికి ఎన్ టి ఎస్ ఎఫ్ పక్షాన మరియు రాష్ట్ర మహిళా సోదరీమణుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు . ఈ కార్యక్రమంలో ఎన్ టి ఎస్ఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అమ్మ వెంకటేష్ యాదవ్, విద్యార్థులు మౌనిక, శిరీష ,స్వప్న,శ్వేత ,అనిత, శృతి, అనూష తదితరులు పాల్గొన్నారు.

మన వార్త
ప్రజాగళానికి అక్షర రూపం
MANA VAARTHA
epaper
చదవడానికి QR కోడ్ ను స్కాన్ చేయండి
http://manavaartha.net
MANA VAARTHA

## సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలు



**కరీంనగర్,జనవరి 03( మన వార్త ప్రతినిధి):** బీసీ సంక్షేమ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్ ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు ముకరంపుర లోని జ్యోతిబాపూలే మైదానంలో ఘనగ నిర్వహించారు.బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, బీసీ జేఏసీ గౌరవాధ్యక్షులు కేశిపెద్ది శ్రీధర్ రాజు ఆది మల్లేశం సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మహిళా అభ్యుదయం కోసం విద్య కోసం ఆ విశ్రాంతిగా కృషిచేసిన దేశంలోనే తొలి ఉపాధ్యాయిని సావిత్రిబాయి పూలే అని చెప్పారు.కుల మత బేదాలకు అతీతంగా సమాజాన్ని ప్రేమించిన ప్రేమ స్వరూపిని ఆధునిక విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మిన ఆమె భర్తతో కలసి1848 జనవరి 1న పూణేలో మొట్టమొదటి బాలికల పాఠశాల ప్రారంభించారని అన్నారు. కుల వ్యవస్థకు పితృ సౌమ్యానికి వ్యతిరేకంగా కడవరకు పోరాడారు. శూద్రుల అస్పృశ్యాల మహిళా హక్కుల కోసం పోరాటం చేయటం తన సామాజిక బాధ్యతగా సావిత్రిబాయి విశ్వసించారని, పీడిత ప్రజల ముఖ్యంగా స్త్రీ విద్యాభివృద్ధికి కృషి చేసిన తొలి తరం మహిళ ఉద్యమకారిణి సావిత్రిబాయి పూలే అని ప్రభుత్వం జన్మదినాన్ని పురస్కరించుకొని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని తెలంగాణ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిన సందర్భంగా హర్షం వ్యక్తం చేశారు. సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు అధికారికంగా ప్రకటించడం పట్ల స్వీట్లు పంపిణీ చేశారు. పెంట శ్రీనివాస్ కాయతోజి బ్రహ్మాచారి, గడమల్ల శ్రీనివాస్, బియ్యని తిరుపతి , శానకొండ వాసు , గూడూరి సురేష్ , ఆకుల సురేష్, సదానంద చారి గుమ్మడి శ్రీనివాస్ , రవీంద్ర చారి తో పాటు బీసీ సంక్షేమ సంఘం మరియు అనుబంధ సంఘ నాయకులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## ఉన్న బస్సు షెల్టర్ ఎక్కడ లేని టాయిలెట్స్ నిర్మాణం ఎప్పుడు



**-మాదిగ ఐక్యవేదిక....**

**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 ( మన వార్త ప్రతినిధి )** సుజాతనగర్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్ తో పాటు పబ్లిక్ టాయిలెట్స్ ఏర్పాటు చేయాలని కోరుతూ, శుక్రవారం నాడు మాదిగ ఐక్యవేదిక ఆధ్వర్యంలో సుజాతనగర్ ఎమ్మార్వో ,మండల ఎండీవో, గ్రామ సెక్రెటరీ అధికారులకు వినతి పత్రం అందజేశారు" సుజాతనగర్ మండల కేంద్రంగా ఏర్పాటైననుండి జన సమూహ రద్దీ ఎక్కువైందని, అనేక అవసరాల రిత్యా మండల పరిధిలో ఉన్న 20 గ్రామ పంచాయతీల నుండి ప్రజలు కేంద్రానికి వస్తున్నారని, అంతేకాక జూలూరుపాడు చంద్రుగొండ చుంచుపల్లి మండలాల నుండి కూడా వస్తున్నారని, అందువలన కేంద్రంలో పబ్లిక్ టాయిలెట్స్ లేక మహిళలతో పాటు అన్ని వర్గాల ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని, ముఖ్యంగా మహిళల ఆత్మగౌరవాన్ని అర్థం చేసుకోవాలని ,గతంలో సుజాతనగర్ మండల కేంద్రంలో బస్సు షెల్టర్ ఉండేదని ,అది ఇప్పుడు ఎక్కడ ఉందో కనిపించడం లేదని, ప్రయాణికుల ఇబ్బందులు పరిగణం లోకి తీసుకుని కబ్జాకు గురైన బస్ షెల్టర్ ను పునర్నిర్మించాలని వినతి పత్రంలో పేర్కొన్నారు, ఈ సందర్భంగా మండల మాదిగ ఐక్యవేదిక మండల అధ్యక్షులు వేల్పుల భాస్కర్ మాట్లాడుతూ ,ఇప్పటికే పలుమార్లు ఇట్టి విషయంపై నిరసన తెలిపామని ,ఇప్పుడు అధికారులకు వినతి పత్రాలు అందించామని, వారు స్పందించి సమస్యను పై అధికారుల దృష్టికి తీసుకువెళ్లి పరిష్కరిస్తామని చెప్పారని అన్నారు, పరిష్కారం చెయ్యకపోతే సుజాతనగర్ మండల కేంద్రంలో కమిటీ ఆధ్వర్యంలో 48 గంటల దీక్ష చేపడతామని అన్నారు, దీని విషయంపై అన్ని వర్గాల ప్రజలు స్పందించాలని కోరారు ,ఈ కార్యక్రమంలో ఐక్యవేదిక గౌరవ సలహాదారులు కత్తి వెంకన్న, సిరిగిరి మురళి ,సహాయ కార్యదర్శి కేసు పాక వెంకటేశ్వర్లు, ప్రత్యేక ఆహ్వానితులు మురిపిటి నాగేష్ ,మండల నాయకులు మురిపిటి గణేష్, రంగపురి వెంకటేశ్వర్లు, మురిపిటి కన్నయ్య ,గుండేటి బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## సావిత్రిబాయి పూలే కు కాంగ్రెస్ పార్టీ ఘన నివాళి



**-అణగారిన సమాజానికి మొదటి పంతులమ్మ...**

**-మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా పూలే జయంతి...**

**జనవరి03బీ హన్మకొండ జిల్లాబీ వరకాల మండలంబీ(మన వార్త ప్రతినిధి శనిగరపు రమేష్)**

భారతదేశ తొలి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను పరకాల పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు కొయ్యడ శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహిళల హక్కులు, సమాన అవకాశాలు విద్య ద్వారానే అందుతాయని నమ్మి మహిళల చదువు కోసం కృషిచేసిన గొప్ప విప్లవకారిణి సావిత్రిబాయి పూలే అని, బహుజనుల కోసం పాఠశాలలు స్థాపించి తానే మొదటి ఉపాధ్యాయురాలుగా మారిందని తెలిపారు. తన జీవితకాలం మహిళల హక్కుల కోసం విద్య కోసం పాటుపడిందని తెలిపారు. బాల్య వివాహాలు, మూఢనమ్మకాలు, సతీసహగమనం వంటి సామాజిక రుగ్మతలను రూపుమాపడానికి కృషి చేశారన్నారు. వితంతు పునర్వివాహం కోసం శ్రమించారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయుల దినోత్సవంగా ప్రకటించినందుకు కాంగ్రెస్ పార్టీ తరఫున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, కౌన్సిలర్లు పంచగిరి జయమ్మ,పోరండ్ల సంతోష్,బండి రాణి సదానందం, నల్లెళ్ల జ్యోతి అనిల్,మార్క ఉమ రఘుపతి,మడికొండ సంపత్, మాజీ ఎంపీపీ ఒంటెరు రామూర్తి,సమన్వయకమిటి సభ్యులు చందుపట్ల రాఘవరెడ్డి,బుర్ర రాజవెంుగిలి,చిన్న గొనాద్,వెంరుగు శ్రీశైలం,దుబాసివెంకటస్వామి,దార్న.వేణుగోపాల్,ఒంటెరు శ్రావణ్ కుమార్,పబ్బ శ్రీనివాస్,లక్కం వసంత,బొచ్చు కట్టయ్య,ఒంటెరు వరుణ్,బొచ్చు జెమిని,సూదమల్ల కిషోర్,తదితరులు పాల్గొన్నారు.

## స్టడీ సెంటర్ లో సావిత్రి బాయి పులే జయంతి వేడుకలు




**జహీరాబాద్, జనవరి 3 (మన వార్తా):** భారత దేశ మొట్ట మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, చదువుల తల్లి సావిత్రీబాయి పులే జయంతిని రితిన్ అకాడమి కోచింగ్ సెంటర్ స్టడీ హాల్ లో ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా స్టడీ సెంటర్ డైరెక్టర్, ప్రేరణాత్మక వక్త (మోటివేషన్ స్పీకర్) ప్రకాష్ మాట్లాడుతూ ఈ దేశ చరిత్రలో సావిత్రీబాయి పులే మహిళ జాతికి దిశా నిర్దేశం అన్నారు. ఆనాటి మనువాద సంప్రదాయంలో అగ్రవర్ణ స్త్రీలతో పాటు దళిత, బహుజన మహిళలు చదువుకోకూడదని నిర్దేశించారని అన్నారు. అలాంటి సాంప్రదాయం ఉన్న రోజుల్లో తన భర్త బాబురావు జ్యోతిరావు పులే ద్వారా చదువుకుని, చీకటి బతుకులు గడుపుతున్న సమాజం ద్వారా ఎన్నో అవమానాలను ఎదుర్కొని, స్త్రీ జాతికి చదువు చెప్పడానికి ముందడుగు వేసిన వీరనారి సావిత్రీబాయి పులే అని అన్నారు. ఆ మహనీయురాలి అడుగు జాడల్లో నడిచి స్త్రీలు ఉన్నత చదువులు చదువుకుని, ప్రభుత్వ ఉద్యోగాల్లో, సమాజ ఉద్దరణలో భాగస్వామ్యం కావాలని పిలుపునిచ్చారు. స్త్రీలు చదువుకోవడానికి ప్రశాంత వాతావరణాన్ని స్టడీ సెంటర్ లో కల్పిస్తున్నామని అన్నారు. కార్యక్రమంలో ఆయా శాఖల ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రయత్నం చేస్తున్న నిరుద్యోగ యువతీ, యువకులు పాల్గొన్నారు.

## జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుక




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 (మన వార్తా ప్రతినిధి)**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుక ఘనంగా జరిపారు ఈ సందర్భంగా జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోదుమూరు సత్యనారాయణ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే సతీమణి అయిన సావిత్రిబాయి పూలే ఈ భారత దేశంలో ప్రథమంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అణగారిన వర్గాల చదువులు నేర్పించిన గొప్ప మానవతావాది అని ఈరోజు ఈ దేశంలో అతడు వర్గాల ప్రజలు విద్యాభివృద్ధికి నోచుకున్నారంటే ఆరోజు ఆమె చేసిన సేవలు ఉపయోగపడ్డాయని తెలియజేశారు సావిత్రిబాయి పూలే ఆశయాలను అమలుపరిచే విధంగా ప్రభుత్వాలను ఒత్తిడి తీసుకురావాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో బీసీ మహిళలు మల్లెల ఉషారాణి మునీలా, రాధిక జిల్లా కార్యనిర్వాహక అధ్యక్షులు కురి మెల్ల శంకర్ జిల్లా ప్రధాన కార్యదర్శి భూపతి శ్రీనివాసరావు కౌన్సిలర్ పల్లపు లక్ష్మణ్, పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జనవరి 9న డిమాండ్ డే జరపండిఎ.ఐ.యు.కె.యస్. జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 (మన వార్త ప్రతినిధి)**ప్రజలు రైతులు కూలీలు సామాన్య ఎదుర్కొంటున్న డిమాండ్లను ప్రచారంలోకి తీసుకు రావడం కోసం అఖిలభారత ఐక్య రైతు సంఘం ఆధ్వర్యంలో జనవరి 9న నిర్వహిస్తున్న ఆల్ ఇండియా డిమాండ్ డే ని వివిధ వర్గాల ప్రజలు పాల్గొని జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి బానోతు ధర్మ కోరారు. మండల పరిధిలోని అన్నారుపాడు గ్రామంలో డిమాండ్ డే గోడపత్రికలను ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ "విత్తనాల నుండి మార్కెట్ వరకు, రైతులకు భారత ప్రభుత్వం అంకితభావంతో కృషి చేస్తుందని, 23 డిసెంబర్ 2024న భారత ప్రభుత్వం తరపున వివిధ జాతీయ వార్తా పత్రికల్లో మొదటి 'పేజీ ప్రకటనల ద్వారా మోడీ ప్రభుత్వం ఊదరగొట్టిందని , వ్యవసాయ మంత్రిత్వ శాఖ తన బడ్జెట్ కేటాయింపులను 2014-15 నుండి 2024-2025 వరకు ఐదు ఇంతలు పెంచినట్లుగా, ఫలితంగా రైతులు సంపన్నులయ్యారని కేంద్ర ప్రభుత్వం ప్రకటించిందని, వాస్తవ పరిస్థితి దానికి విరుద్ధంగా ఉందని ఆయన అన్నారు.అదే విధంగా వ్యవసాయ ఉత్పత్తుల కనీస మద్దతు ధర ఐదు రెట్లు పెంచారా అని కేంద్ర ప్రభుత్వాన్ని నిలదీశారు."రైతుల" జీవిత అనుభవాలు వ్యవసాయ కూలీలు, అసంఘటిత, ఐసీడీఎస్, మధ్యాహ్న భోజన కార్మికుల వేతనాలు ఐదు రెట్లు పెరిగాయా? అని ఆయన ప్రశ్నించారు.2014 నుండి వ్యవసాయ కూలీల వాస్తవ వేతనాలు ప్రతి సంవత్సరం 113 శాతం తగ్గాయని భారత వ్యవసాయ మంత్రిత్వ శాఖ గణాంకాలు తెలియజేస్తున్నాయని ధర్మ తెలిపారు.మోడీ పాలనలో "ఐదు రెట్లు పెంచండి" అని జుమ్లా ప్రచారం చేస్తున్నప్పటికీ, వాస్తవానికి గత పదేళ్లలో నాలుగు ఫ్లాగ్ షిప్ పథకాల్లో బడ్జెట్ కేటాయింపులు ప్రజా పంపిణీ వ్యవస్థ, ఎన్ఆర్ఆజివి, ఐసిడిఎస్ మరియు మిడ్ డే మీల్స్ మోడీ పాలనలో నిర్వీర్యమయ్యాయని విమర్శించారు.సాగు భూములకు రైతు భరోసా ఒకేసారి ఇవ్వాలని,రైతు రుణమాఫీ సమగ్రంగా అమలు చేయాలని,చట్టబద్ధం చేయాలని, సమగ్ర ఖర్చుల మీద 50% అదనంగా కలిపి నిర్ణయించాలని,లో 200 రోజుల పని, రోజుకు 600 రూపాయల వేతనం ఇవ్వాలని,వ్యవసాయ కూలీలు, చిన్న సన్నకారు, మధ్య తరహా రైతుల రుణమాఫీ చేయాలని,అటవీ హక్కుల చట్టం 2006 సమగ్రంగా అమలు చేయాలని,పోడు భూములకు పట్టాలివ్వాలని,భూమి లేనివారికి భూమి, ఆకలితో ఉన్నవారికి ఆహారం, ఇల్లు లేనివారికి ఇల్లు మరియు నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇవ్వాలని తదితర డిమాండ్లను పరిష్కరించాలనిదేశవ్యాప్త రైతాంగ ఉద్యమాన్ని చేపట్టిందని, ఉద్యమంలో ప్రజల అధిక సంఖ్యలో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీతారాం, సర్దార్, చందు, నోకియా, మునియా, నేల, సుజాత, శాంతి, సరోజ, మధ్యః, పార్వతి, జగమాల్, జగదీష్, అజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ వద్దిరాజు ఎమ్మెల్సీ సిరికొండ, రాజ్యసభ మాజీ సభ్యులు రావులతో కలిసి సంఘ సంస్కర్త సావిత్రి భాయికి నివాళి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 (మన వార్తా ప్రతినిధి)** రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నాయకులు సిరికొండ మధుసూదనాచారి, రాజ్యసభ మాజీ సభ్యులు రావుల చంద్రశేఖరరెడ్డితో కలిసి స్త్రీఅభ్యుదయవాది, గొప్ప సంస్కర్త,స్త్రీవిద్య,అణగారిన వర్గాల హక్కుల కోసం పోరాడిన వీరవనిత సావిత్రి భాయిపూలేకు ఘనంగా నివాళులర్పించారు.సావిత్రి భాయి 194వ జయంతి సందర్భంగా ఎంపీ రవిచంద్ర ఎమ్మెల్సీ మధుసూదనాచారి, మాజీ ఎంపీ చంద్రశేఖర్ రెడ్డి, సాహిత్య అకాడమీ మాజీ చైర్మన్ జూలూరు గౌరీశంకర్, మాజీ ఎమ్మెల్యే శశిధర్ రెడ్డి తదితర ప్రముఖులతో కలిసి శుక్రవారం హైదరాబాద్ తెలంగాణ భవన్ లో ఆమె చిత్రపటానికి పూలుజల్లి ఘనంగా నివాళులర్పించి స్త్రీవిద్యా వ్యాప్తికి చేసిన కృషిని కొనియాడారు.ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు గెల్లు శ్రీనివాస్ యాదవ్,కోతి కిశోర్ గౌడ్,తుంగబాలు,గాంధీ నాయక్ తదితరులు పాల్గొని సావిత్రి భాయి చిత్రపటానికి పూలువేసి.నివాళులర్పించారు.

## కొత్తగూడెం నియోజకవర్గం పర్యటనకు వచ్చిన మంత్రి పొంగులేటి కి రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్

# కొత్వాల ఆధ్వర్యంలో ఘన స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 ( మన వార్తా ప్రతినిధి)** కొత్తగూడెం నియోజకవర్గంలో అధికార పర్యటనకు వచ్చిన రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి.కి పాల్వంచలో రాష్ట్ర మార్కెఫెడ్ డైరెక్టర్, డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు.ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పాల్వంచ మండలం పరిధిలోని ప్రభాత్ నగర్ (రెడ్డి గూడెం), పాండురంగాపురం గ్రామాలలో అభివృద్ధి పనుల శంకుస్థాపనకు వచ్చిన పొంగులేటి, పార్లమెంట్ సభ్యులు రామసహాయం రఘురాంరెడ్డి, కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు.ను స్థానిక అంబేద్కర్ సెంటర్ లో కొత్వాల.శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి.యర్రంశెట్టి ముత్తయ్య, సీనియర్ కాంగ్రెస్ నాయకులు జాలే జానకిరెడ్డి, ఎల్ డి ఎం కోఆర్డినేటర్ బద్ది కిషోర్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, పట్టణ, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పైడిపల్లి మహేష్, మెలిగ మహేష్, కాంగ్రెస్ నాయకులు మహీపతి రామలింగం, కాపా శ్రీను, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, వై వెంకటేశ్వర్లు, దొప్పలపూడి సురేష్ బాబు, కాపర్తి వెంకటాచారి, అడ్వకేట్ తుమ్మల శివారెడ్డి, చింతా నాగరాజు, గంగిరెడ్డి భువన సుందర్ రెడ్డి, సాదం రామకృష్ణ, కందుకూరి రాము, దారా చిరంజీవి, డిష్ నాగేశ్వరరావు, ఎస్.కె చాంద్ పాషా, పులి సత్యనారాయణ, నల్లమల్ల సత్యం, ఉండేటి శాంతివర్ధన్, జాలే కరుణాకర్ రెడ్డి, సామా వెంకట్ రెడ్డి, భూక్యా గిరి ప్రసాద్, హెచ్ మధు, నాగిరెడ్డి, బోసెట్టి సాంబయ్య, సామా జనార్ధన్ రెడ్డి, భద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండు కోట్ల వ్యయంతో ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ప్రారంభించిన మంత్రి పొంగులేటి



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**జిల్లా పర్యటన సందర్భంగా సుజాతనగర్ మండలంలోని చనిపోయిన పలువురి కాంగ్రెస్ నాయకుల కుటుంబ సభ్యులను రాష్ట్ర రెవిన్యూ, గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పరామర్శించారు. అనంతరం వేపలగడ్డ గ్రామం నుండి బృందావనం వరకు ఆర్%డ%బి నిధులతో 2 కోట్ల వ్యయంతో మూడు కిలోమీటర్ల వరకు ఏర్పాటు చేసిన సెంట్రల్ లైటింగ్ ను ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తో కలిసి ప్రారంభించారు. ఈసందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ..... ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఎదురైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడం లో ముందు ఉంది అని అన్నారు. ఏజెన్సీ ప్రాంతమైన కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి లో వెనుకబడి ఉందని అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో నిలుపుతామని అన్నారు.

# మహిళా ఉపాధ్యాయులకు ఘన సన్మానం



**-మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్....**

**వేములవాడ జనవరి 03 ( మన వార్త ప్రతినిధి )**స్త్రీల విద్యాభివృద్ధికి కృషి చేసి, దేశంలోనే తొలి బాలికల పాఠశాల ప్రారంభించి, బాల్య వివాహాలపై అలుపెరుగని పోరాటం చేసిన మహోన్నత వ్యక్తి సంఘ సంస్కర్త శ్రీమతి సవిత్రీబాయి పూలే జయంతిని తెలంగాణ ప్రభుత్వం జనవరి, 3న అధికారికంగా మహిళా ఉపాధ్యాయ దినోత్సవం ప్రకటించిన సందర్భంగా విద్యార్థినీ, విద్యార్థుల భవిషత్తుకు తమ వంతుగా విద్యాబుద్ధులు నేర్పుతున్న మహిళా టీచర్లను ఈ సందర్భంగా సన్మానించాలన్న ఉద్దేశ్యంతో ప్రభుత్వ బాలికల పాఠశాలలో పనిచేసే మహిళా ఉపాధ్యాయులు టి.మాధవి, కె.రాధిక, సీ.హెచ్.అరుంధతి, ఏ. సరళ, టి.సరిత మరియూ ఎన్.స్వాతి గార్లను ఈ రోజు మై వేములవాడ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సత్కరించి జ్ఞాపిక అందజేయడం జరిగిందని ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ అన్నారు.ట్రస్టు సభ్యులు డాక్టర్ రవీందర్ మాట్లాడుతూ విద్యార్థులకు విద్యా బుద్ధులు నేర్పడడమే కాక వారు చెడు మార్గాల్లో ప్రయాణించకుండా సక్రమ మార్గంలో పయనించేలా పలుసూచనలు చేస్తూ, మంచిబాటలో పయనించేలా కృషి చేస్తున్న ఉపాధ్యాయుల పాత్ర గొప్పదని,ఈ సందర్భంగా ఉపాధ్యాయుని ఉపాధ్యాయులకు అభినందనలు తెలియ జేస్తున్నామన్నారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు మండల విద్యాధికారి బి.బన్నాజి తో పాటు పాఠశాల సిబ్బంది మరియూ ట్రస్టు సభ్యులు మధు మహేష్, నగుబోతు రవీందర్, డాక్టర్. బెజ్జంకి రవీందర్, గొంగళ్ళ రవికుమార్, పొలాస రాజేందర్, తోట రాజు, పసుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గోవిందరాజుల స్వామివారిని దర్శించుకున్న ప్రభుత్వ విప్ ఆది



**వేములవాడ, జనవరి 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
చందుర్తి మండలం సనుగుల గ్రామంలోని శ్రీ శ్రీదేవి భూదేవి సమేత గోవిందరాజుల స్వామి వారిని శుక్రవారం ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకున్నారు.ఆలయ కమిటీ సభ్యులు ప్రభుత్వ విప్ కు ఘనస్వాగతం పలికారు. స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు.గోవింద రాజుల స్వామి వారి ఆశీస్సులతో ప్రజలంతా ఆయురారోగ్యాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని సకాలంలో వర్షాలు సమృద్ధిగా కురిసి రైతులు పాడిపంటలతో సంతోషంగా ఉండాలని వేడుకున్నారు.

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ లలో సావిత్రిబాయి పూలే జయంతి




**వేములవాడ, జనవరి 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):**
వేములవాడ పట్టణంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్స్ లలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను అత్యంత వైభవంగా జరిపినారు.ఈ వేడుకలకు పాఠశాల డైరెక్టర్ శ్రీ సన్నిధి వెంకట కృష్ణ జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు .1848 మే 12 న సావిత్రిబాయి పూలే గారు భారత దేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలను ప్రారంభించారు. వీరి సేవలకు గుర్తింపుగా మన రాష్ట్ర ప్రభుత్వము జనవరి మూడో తారీకు ను మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా ప్రకటించారు. ఈ వేడుకలు నిర్వహించడం పట్ల మహిళా ఉపాధ్యాయురాలులు, ఉపాధ్యాయులు ,తల్లిదండ్రులు మరియు పిల్లలు సంతోషం వ్యక్తం చేసినారు.

## ఇటీవల మరణించిన కుటుంబాన్ని పరామర్శించిన ఏనుగు మనోహర్ రెడ్డి



**వేములవాడ, జనవరి 03 (మన వార్త ప్రతినిధి నందు రావు):** వేములవాడ పట్టణానికి చెందిన,కొప్పు సుధాకర్,(40) ఇటీవల గుండెపోటుతో మరణించగా, వారి కుటుంబాన్ని పరామర్శించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఏనుగు మనోహర్ రెడ్డి, వెంగళ శ్రీకాంత్ గౌడ్, ప్రేమ్ చారీ, భగవాన్ తదితరులు.

## నిబంధనలకు విరుద్ధంగా ఓ ప్రైవేట్ కళాశాల నిర్వహణ




**హసన్ పర్తి జనవరి 03(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):** హనుమకొండ జిల్లా అర్బన్ హసన్పర్తి మండల పరిధిలో ఉన్నటువంటి ఓ ప్రైవేట్ కళాశాల నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తున్నప్పటికీ జిల్లా అధికారి పట్టించుకోకపోవడం తో చర్చనీయంగా మారింది సదరు కళాశాలలో విద్యార్థి ప్రవేశం పొందే సమయంలో ఫీజు ఒకటి చెప్పి. తదనంతరం అధిక ఫీజులు దన్నుకుంటున్నారు దీంతో విద్యార్థుల తల్లిదండ్రులు అధిక ఫీజులు చెల్లించకపోవడంతో మధ్యలోనే మానివేసే పరిస్థితి నెలకొంటున్నది కళాశాలలో విద్యార్థుల నుండి ముందస్తుగా చెప్పిందానికంటే అధిక ఫీజులు వసూలు చేస్తున్నప్పటికీ కనీస వసతులు కల్పించడం లేదు వసతి గృహంలో ఒక్కొక్క రూమ్ లో ఉండవలసిన దానికంటే ఎక్కువ విద్యార్థులను ఉంచుతున్నారు. రూమ్ లో ఫ్యాన్ లు ఎక్కువ లేకపోవడం తో దీంతో విద్యార్థులకు సరైన గాలి అందకపోవడం వెలుతురు సమస్య ఏర్పడి అస్వస్థకు గురవుతున్నామని తల్లిదండ్రులకీ విద్యార్థులు వాపోతున్నారు.స్నానపు గదులు, మరుగుదొడ్లు ఎక్కువ లేకపోవడంతో అధిక సమయం కేటాయించాల్సి వస్తుంది.దీనితోపాటు మార్కెట్లో నిలువగా ఉన్న కూరగాయలను తక్కువ ఖర్చుతో కొనుగోలు చేసి విద్యార్థులకు భోజనాన్ని అందిస్తున్నారు నాణ్యతలేని భోజనం మూలంగా విద్యార్థులలో పోషక విలువలు లోపించి అనారోగ్యానికి గురవుతున్నారు. కళాశాలలో విద్యార్థులకు క్రీడా మైదానం లేకపోవడం మూలంగా వారిలో క్రీడా నైపుణ్యాలు మరుగున పడుతున్నాయి. విద్యతోపాటు పోటీ పరీక్షలకు సన్నద్ధం చేయవలసి ఉండగా యజమాన్యం నిర్లక్ష్యం వహిస్తుంది దీని మూలంగా విద్యార్థులు పోటీ పరీక్షల్లో వెనుకబడుతున్నారు. ప్రైవేట్ కళాశాలలో నెలకొన్న సమస్యలను జిల్లా అధికారి డి ఐ ఇ ఓ దృష్టికి తీసుకెళ్లిన కూడా ఏలాంటి చర్యలు తీసుకోకపోవడం గమనార్హం ఇప్పటికైనా విద్యార్థుల భవిష్యత్తు దృష్ట్యా జిల్లా అధికారులు తమ నిర్లక్ష్యం ధరణి వీడి తగు చర్యలు చేపట్టాలని కోరుతున్నారు.

## సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో కాంస్య పతకాలు



**ములుగు జనవరి 3 మనవార్త**
సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లాకు చెందిన విద్యార్థులు కాంస్య పతకాలు సాధించినట్లు బాక్సింగ్ కోచ్ మామిడిపెల్లి రమేష్ తెలిపారు.డిసెంబర్ 31 నుండి ఈ నెల 2 వరకు హైదారాబాద్ లోని (ఎల్బీ స్టేడియం) లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన సీఎం కప్ రాష్ట్ర స్థాయి బాక్సింగ్ పోటీలలో ములుగు జిల్లాలోని సాంఘిక సంక్షేమ బాలికల పాఠశాలకు చెందిన నవీన (50కేజీల విభాగంలో), సోనియా (46కేజీల విభాగంలో) అత్యంత ప్రతిభ కనబరిచి కాంస్య పతకాలు సాధించారని కోచ్ రమేష్ తెలిపారు.వీరిని పాఠశాల ప్రిన్సిపాల్ నర్మద భాయ్, వ్యాయామ ఉపాధ్యాయులు త్రివేణి, శ్రీలత, ఉపాద్యాయులు, విద్యార్థులు అభినందించారు.

## కలెక్టరేట్ లో సావిత్రిబాయి పూలే జయంతి



**హనుమకొండ జిల్లా జనవరి03(మనవార్తప్రతినిధి కొడెపాక(శ్రీకాంత్):**దేశంలోనే మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతిని శుక్రవారం ఘనంగా నిర్వహించారు.హనుమకొండ కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో నిర్వహించిన ఈ కార్యక్రమానికి వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరావగా, హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, తదితరులు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లాలోని వివిధ పాఠశాలలకు చెందిన మహిళా ఉపాధ్యాయులను శాలువాలు, జ్ఞాపికలతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కలెక్టర్ తదితరులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కుడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి, గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ అశ్విని తానాజీ వాకడే,హనుమకొండ ఆర్డీవో రాథోడ్ రమేష్, డీఈవో వాసంతి, మహిళా ఉపాధ్యాయులు,కలెక్టరేట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మహనీయుల స్ఫూర్తి,ఆశయాలతో ముందుకు సాగాలి



**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్...**
**-కలెక్టరేట్ లో ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు,మహిళా ఉపాధ్యాయ దినోత్సవం...**
**ములుగు జనవరి 3 మనవార్త**
మహనీయుల స్ఫూర్తి,ఆశయాలతో ముందుకు సాగాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అన్నారు.ప్రముఖ సంఘ సంస్కర్త సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సావిత్రిబాయి పూలే చిత్రపటానికి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు ఇంచార్జీ సంపత్ రావు ఇతర అధికారులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అట్టడుగు వర్గాల అభ్యున్నతికి కృషి చేసిన మహనీయురాలు సావిత్రిబాయి పూలే అని కొనియాడారు.అనేక ఆంక్షలతో కూడిన నాటి సమాజంలోనూ తన భర్త జ్యోతిరావు పూలే ప్రోత్సాహంతో సావిత్రిబాయి చదువు నేర్చుకుని ఉపాధ్యాయురాలు అయ్యారని గుర్తు చేశారు. విద్యను అభ్యసిస్తేనే స్త్రీ విముక్తి సాధ్యమవుతుందని గ్రహించిన సావిత్రిబాయి, సాటి మహిళలను విద్యావంతులుగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో బాలికల పాఠశాలను ప్రారంభించి మహిళా చైతన్యానికి బాటలు వేశారని, తద్వారా ఆధునిక భారతదేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలిగా కీర్తి గడించారని అన్నారు. అస్పృశ్యత, అంటరానితనం, కులవివక్షత వంటి సామాజిక రుగ్మతలను నిర్మూలించేందుకు పూలే దంపతులు చేసిన పోరాటం, చూపిన తెగువ స్ఫూర్తిదాయకమని అన్నారు.ఆనాటి ఆధిపత్య వర్గాల సామాజిక కట్టుబాట్ల కారణంగా ఎన్ని అవాంతరాలు ఎదురైనా, వాటిని లెక్కచేయకుండా మహిళల విద్యాభివృద్ధికి అకుంఠిత దీక్షతో కృషి చేసిన ధీశాలి సావిత్రిబాయి పూలే అని ప్రశంసించారు.ఆ మహనీయురాలి స్ఫూర్తితో మహిళల అభ్యున్నతి కోసం కృషి చేయాలని, అప్పుడే ఆమె ఆశయ సాధనకు కృషి చేసినట్లు అవుతుందని అన్నారు.ఈ సమాజంలో ప్రస్తుత పరిస్థితుల్లో కూడా కొన్ని విషయాల్లో వివక్షకు గురవుతున్న క్రమంలో వాటిని రూపుమాపాల్సిన బాధ్యత కూడా అందరిపై ఉందని కలెక్టర్ తెలిపారు.సావిత్రిబాయి సేవలను గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం ఇకనుండి ఆమె జయంతిని పురస్కరించుకుని ప్రతియేటా జనవరి 3 వ తేదీన మహిళా ఉపాధ్యాయ దినోత్సవం నిర్వహించాలని నిర్ణయించిందని తెలిపారు.ఈ సందర్భంగా ఉత్తమ ఉపాధ్యాయినులుగా ఎంపికైన జి. నీరజ,వి. జ్యోతి, జె. మమత, టి. రాధిక, కే. భాగ్యలక్ష్మి,కె. జయశ్రీ, సిహెచ్. రాణి, ఎల్. పద్మ, వి. రమాదేవి, పర్వతాల రమాదేవి, సిహెచ్. మాధురి దేవి, ఏ. మధురిమ, కే. సునీత, జి. లక్ష్మి, పద్మావతి, రిజ్వానా కౌసర్ బేగం, ఏం. సమ్మక్క, బి. సుమలతాదేవి లను ఘనంగా సత్కరించారు.ఈ కార్యక్రమంలో డిసిఇబి కార్యదర్శి ఈ సూర్యనారాయణ, జిల్లా సైన్స్ అధికారి అప్పని జయదేవ్, సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు అర్షం రాజు, కాటం మల్లారెడ్డి, గుల్లపల్లి సాంబయ్య,జి రమాదేవి, మండల విద్యాశాఖ అధికారులు సామల శ్రీనివాసులు, కేశవరావు, కొయ్యడ మల్లయ్య, మేనక, వెంకటేశ్వర్లు వివిధ ఉపాధ్యాయ సంఘాల జిల్లా బాధ్యులు,జిల్లాలోని ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**గంభీరావుపేట, జనవరి 3 మన వార్త (ప్రతినిధి )**
అణగారణ వర్గాలకు సైతం విద్య కావాలని, మహిళలను చిన్న చూపు చూస్తున్న తరుణంలో తాను విద్య నేర్చుకోవడం ఏ కాకుండా దేశంలోని ప్రతి ఒక్క మహిళ విద్య నేర్చుకోవాలనే సంకల్పంతో మహిళలకు విద్యా నేర్పి ఆదర్శంగా నిలిచిన మహాత్మా సావిత్రిబాయి పూలే 194వ జయంతి వేడుకలను గంభీరావుపేట గంభీర్రావుపేట ముదిరాజ్ సంఘం అధ్యక్షుడు శాస్త్ర బోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ముదిరాజ్ మహాసభ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధికార ప్రతి పర్శ హనుమాన్లు హాజరై సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే అణగారిన వర్గాల కోసం చేసిన సేవలను ముఖ్యంగా మహిళలకు విద్యను నేర్పడంలో ఆమె చేసిన సేవలు మరువలేని వాని నేడు ప్రతి ఒక్కరూ విజన్ అభ్యసిస్తున్నారంటే ఆమె చేసిన సాహసమేనని సావిత్రిబాయి పూలెను ఆదర్శంగా తీసుకొని ప్రతి ఒక్కరు ముందుకు సాగాలని సూచించారు. సిరిసిల్ల జిల్లా కేంద్రంలో ఇప్పటివరకు మహాత్మ జ్యోతిభ సావిత్రిబాయి పూలే విగ్రహాలు సావిత్రిబాయి పూలే విగ్రహాలు లేవని కాంగ్రెస్ నాయకులు ముందుకు వచ్చి ఇప్పటికైనా జిల్లా కేంద్రంలో విగ్రహాల ఏర్పాటు చేయాలని కోరారు. కార్యక్రమంలో ముదిరాజ్ సంఘం ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, ఉపాధ్యక్షులు ముచ్చ ఆనందం పిట్ల నరసయ్య, నాయకులు పిట్ల నరసయ్య జజ్జరిరమేష్ శివంది దేవయ్య పెరిమెల్లి రమేష్ పాల్వంచ సంతోష్ పాల్వంచ బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్ మెంట్ వారి ఆధ్వర్యంలో కళాజాత, అయోడిన్ పై అవగాహన



**గంబిరావుపేట, జనవరి 3 మన వార్త (ప్రతినిధి )**
మండల కేంద్రంలో ఆశీర్వాద్ స్మార్ట్ ఇండియా, ఇన్స్టిట్యూట్ ఫర్ గ్లోబల్ డెవలప్మెంట్ స్వచ్ఛంద సంస్థ ద్వారా కళాజాత ప్రోగ్రాం నిర్వహించి అయోడిన్ లోపం ద్వారా యుక్తవయస్సు మహిళల్లో, పిల్లల్లో మందబుద్ధి, శారీరక ఎదుగుదల లోపిస్తుందని, గాయిటర్, థైరాయిడ్ వంటి రుగ్మతలు వస్తాయని అందుకు గర్భవతులు, పాలిచ్చే తల్లులు, విద్యార్థులు అయోడిన్ ఉన్న సీ ఫుడ్ అయినటువంటి చేపలు, రొయ్యలు, మరియు కూరగాయలు, పాలు, నాణ్యమైన పౌష్టిక ఆహారం, మంచి భోజనం తీసుకోవాలని కళాజాత ప్రోగ్రాం ద్వారా వివరించారు. ఇట్టి కార్యక్రమంలో మండల కోఆర్డినేటర్ సంగీత, మరియు రాయల ఓంకార్ కళాజాత బృందం, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## సీఎం కప్ లో భాగంగా స్టేట్ పవర్ లిఫ్టింగ్ లో 2 బంగారు పతకాలు 1 కాంస్య పతకం



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 ( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**
భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ సభ్యులు సీఎం కప్ లో భాగంగా, ఎల్బీ స్టేడియంలో డిసెంబర్ 31 నుంచి జనవరి 2వ తేదీ వరకు జరిగిన స్టేట్ పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు, రెండు బంగారు పతకాలు ఒక కాంస్య పతకం, సాధించినట్లు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనరల్ సెక్రెటరీ జివి రామిరెడ్డి తెలిపారు. గెలుపొందిన క్రీడాకారుల్లో 66 కేజీల పురుషుల విభాగంలో మోడెం వంశీకి బంగారు పతకం, 57 కేజీల మహిళల విభాగంలో బట్టు శ్వేత కి బంగారు పతకం, 62 కేజీల విభాగంలో ఎస్కే రేష్మా కి కాంస్య పతకం వచ్చినట్లు తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులను జిల్లా స్పోర్ట్స్ ఆఫీసర్, పరంధామ రెడ్డి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ ఉపాధ్యక్షుడు, వి మల్లేష్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు భోగాల శ్రీనివాస్ రెడ్డి, జిల్లా జనరల్ సెక్రెటరీ జీవీ రామిరెడ్డి, జిల్లా వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ శివరామకృష్ణ ప్రసాద్, జిల్లా కోశాధికారి మహంతి వెంకటకృష్ణాజి ( సీనియర్ నేషనల్ పవర్ లిఫ్టర్ ) మరియు పట్టణ ప్రముఖులు, పలు క్రీడా సంఘాలు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి సభ్యులు, పట్టణ ప్రముఖ సంఘ సేవకుడు, గాదె మాధవరెడ్డి, మరియు భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ సభ్యులు తదితరులు అభినందించడం జరిగింది.

## సావిత్రిబాయి పూలే జయంతినీ ఎంపియుపిఎస్ ఆర్ అండ్ ఆర్ కాలనీ వన్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు



**- సావిత్రిబాయి పూలే జయంతినీ మహిళ ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహించారు..**
**గజ్వేల్ జనవరి 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**
మహిళల అభ్యున్నతికి దారి చూపిన మార్గదర్శి, కుల వివక్ష, పితృస్వామిక పీడలపై పోరాడిన వీరనారి, సామాజిక సంస్కర్త సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా ఎంఈఓ కృష్ణ,కాంప్లెక్స్ హెచ్ఎం శ్రీనివాస్ రెడ్డి, ప్రధానోపాధ్యాయుడు మహాదేవుని భాస్కర్, ఉపాధ్యాయులు ఆ మహనీయురాలికి ఘనంగా నివాళులు అర్పించారు. మహిళల విద్యకు ఆద్యురాలిగా నిలిచి, సమానత్వానికి పోరాడిన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా జరుపుకుంటున్న తరుణంలో మహిళా ఉపాధ్యాయులందరికీ ఎంఈఓ కృష్ణ శుభాకాంక్షలు తెలియజేశారు. సందర్భంగా మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఆశయాలను, పూలె దంపతుల సేవలను త్యాగాలను గుర్తు చేసుకున్నారు. భారత సమాజంలో చారిత్రాత్మకమైన మార్పుకు సావిత్రిబాయి పూలే పునాది వేశారని అన్నారు. లింగ వివక్ష, కుల అసమానతలపై ఆమె చేసిన పోరాటం ప్రతి ఒక్కరికి స్ఫూర్తిదాయకమని అన్నారు.పూలే ఆశయాలను ముందు తరాలకు కూడా అందించాలి అన్నారు. విద్యార్థులు శ్రద్ధతో చదువుకోవాలని తెలిపారు. అదేవిధంగా పాఠశాల ఉపాధ్యాయుల బృందం యొక్క పనితీరును చూసి అభినందించారు. అనంతరం విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది. పాఠశాలలో మహిళ ఉపాధ్యాయులందరినీ సన్మానించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, మంజుల, ఆర్ రేణుక, ఎం ప్రభావతి, బి గీతా మాధురి, సిహెచ్ శ్వేత, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా సావిత్రిబాయి పూలే మహిళా ఉపాధ్యాయ దినోత్సవం



**వేములవాడ జనవరి 03 (మన వార్త ప్రతినిధి )**
ప్రాథమిక పాఠశాల బాలరాజు పల్లి వేములవాడ రూరల్ మండలంలో శుక్రవారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలకు అనుగుణంగా భారతదేశపు మొదటి మహిళ ఉపాధ్యాయిని అయిన శ్రీమతి సావిత్రిబాయి పూలే జయంతి .. సందర్భంగా పాఠశాల ఉపాధ్యాయు డు. పులి రామ్ గోపాల్ మాట్లాడుతూ మహిళల , బాలికల విద్యకోసం, అసమానతలు లేని కుల రహిత సమాజం కోసం,మహిళల,అణగారిన వర్గాల హక్కులకోసం, మూడనమ్మకాల నిర్మూలనకై,అస్పృశ్యతలను రూపుమాపడానికై ఉద్యమించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, సంఘసంస్కర్త సావిత్రిభాయి పూలే జయంతి సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయులైన లతిక మేడం అనిత టీచర్లను వాళ్లతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాజేశం ఉపాధ్యాయులు మధుకర్ పాల్గొన్నారు.

## రాష్ట వక్ఫ్ బోర్డు చైర్మన్ కు ,ఆహ్వానం



**గంభీరావుపేట జనవరి 3 మన వార్త (ప్రతినిధి )**
మండలం లోని ముస్తఫానగర్ హాజ్రత్ మీరా షాహ ఖాదిరి హోలై ఉర్సు ఉత్సవాలకు రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ అజ్మతుల్లా హుసేని ను దర్గా పూజారి ( ముత్తా వలి )అబ్దుల్ రహీం ఆహ్వానించారు. ఈ మేరకు హైదరాబాద్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల 11, 12 వ తేదీలో నిర్వహిస్తున్న ఉత్సవాలకు రావాలని ఆహ్వానించారు.

## పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని పరిశీలించిన ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి



**హనుమకొండ జిల్లా జనవరి03(మనవార్త ప్రతినిధి కొడెపాక శ్రీకాంత్ ):**
హనుమకొండ సుబేదారిలోని పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయాన్ని వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, కుడా చైర్మన్ వినగల వెంకట్రాంరెడ్డి, జిల్లా కలెక్టర్ ప్రావిణ్య, జిడబ్ల్యూఎంసి కమిషనర్ అశ్విని తానాజీ వాకడే శుక్రవారం పరిశీలించారు.కార్యాలయం తోపాటు చుట్టూ ఉన్న పరిసరాలను ఎమ్మెల్యే తదితరులు పరిశీలించారు.పాత కలెక్టర్ క్యాంప్ కార్యాలయ భవనాన్ని మరమ్మతు పనులు చేయించి అందుబాటులోకి తీసుకురావడానికి గల అవకాశాలను గురించి అధికారులతో ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి చర్చించారు.ఈ సందర్భంగా కుడా పీవో అజిత్ రెడ్డి, ఈఈ భీమ్ రావు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రి బాయి పూలే జీవితం ఆదర్శప్రాయం



**-జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్..**

**శంకరపట్నం:జనవరి 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**శంకరపట్నం మండల కేంద్రంలో జాతీయ బీసీ సంఘం మండల అధ్యక్షుడు బొంగోని అభిలాష్ గౌడ్ ఆధ్వర్యంలో శుక్రవారం సావిత్రిబాయి పూలే 194వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..సత్యశోధకు సమాజ్ అనే సంస్థను స్థాపించి సంఘసంస్కర్తగా సతీసహగమనం,కులవ్యవస్థ,పితృస్వామ్య,మూఢనమ్మకా లకు వ్యతిరేకంగా వారు పోరాటం చేశారని ఆధునిక భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు స్త్రీల విద్యాభివృద్ధికి స్త్రీల బానిస విముక్తి కోసం అహర్నిశలు పరితపించిన మాతృమూర్తి అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో సామాజికవేత్త కోరిమి వెంకటస్వామి, తెలంగాణ ఉద్యమకారుడు బూర్ల మొగిలి,సిపిఎం నాయకులు వడ్ల రాజు,గాజుల కుమారస్వామి ఎల్కపెల్లి కుమార్,శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలో పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం




**జనవరి 3 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి పట్టణంలోని ఎమ్మార్వో కార్యాలయం ముందు బిసి సబ్ ప్లాన్ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ సత్యం మాట్లాడుతూ మహిళా చైతన్యానికి ఆద్యురాలు, చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అజన్మాంతము తాడిత పీడిత జనాల అభ్యున్నతి కోసం భర్త జ్యోతిరావు పూలే తో కలిసి పరితపించారు. మన దేశంలో ఏ ఆడపిల్ల అయినా తమ గుండెల్లో పెట్టుకోవాల్సిన ఏకైక వ్యక్తి సావిత్రిబాయి పూలే ని, మన దేశంలో ఆడపిల్లల చరిత్ర, వర్తమానం,భవిష్యత్తును అక్షరాలతో వెలిగించిన జ్ఞాన జ్యోతి భారతదేశ మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి పూలే అని ఈ సందర్భంగా చైర్మెన్ ఎడ్మ సత్యం తెలియజేశారు.ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ జనార్దన్ రెడ్డి,మాజీ చైర్మన్ శ్రీశైలం , వైస్ చైర్మన్ షాహెద్, బిసి సబ్ ప్లాన్ నాయకులు రాజేందర్,సైదులు గౌడ్, దుర్గ ప్రసాద్,మరోజు మధు, పడకంటి శివ, సూరి, శ్రీధర్ తదితరులు ఉన్నారు.

## చదువుల తల్లి సావిత్రీబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా,వేములవాడ బీసీ సాధికారిత సంఘం ఘన నివాళులు




**వేములవాడ జనవరి 03 (మన వార్త ప్రతినిధి )**స్త్రీ జాతి ఔన్నత్యం కోసం,స్త్రీ విద్య కోసం జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే.పోలాస నరేందర్ కన్వీనర్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం.తూపుకారి సత్తయ్య.అధ్యక్షులు బీసీ సాధికారిత సంఘం.వేములవాడఇల్లందుల వెంకటేష్,ప్రధానకార్యదర్శి బీసీ సాధికారిత సంఘం వేములవాడ నేడు చదువుల తల్లి సావిత్రీబాయి పూలే 194 వ జయంతి సందర్భంగా,వేములవాడ పట్టణ బీసీ సాధికారిత సంఘం కార్యాలయం లో సావిత్రీబాయి పూలే ఫోటోకు పూలమాలలు వేసి,బీసీ సాధికారిత సంఘం సభ్యులు ఘనంగా నివాళులు అర్పించారు.చదువులతల్లి సావిత్రి బాయి పూలే స్త్రీ విద్యకోసం తన జీవితాన్ని ధారపోసిన మహనీయురాలు సావిత్రీబాయి పూలే అని ఉమ్మడి కరీంనగర్ జిల్లా బీసీ సాధికారిత సంఘం కన్వీనర్ అన్నారు.స్త్రీ జాతి ఔన్నత్యం కోసం,అణచివేతకు గురైన కులాల స్వేచ్ఛ కోసం చేసిన త్యాగాలు మరువలేనివని నరేందర్ అన్నారు.మహిళా సాధికారిత కోసం సావిత్రీబాయి పూలే ఎంతగానో శ్రమించారని,భారత దేశంలో మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు కావడం మహిళలే కాకుండా ,ఈ దేశం గర్వించదగ్గ విషయం అని నరేందర్ అన్నారు.నాటి సావిత్రీబాయి పూలే కృషే,నేడు మహిళలు అన్ని రంగాలలో ముందుకు వెళ్తున్నారన్నారు.ముఖ్యంగా ప్రభుత్వాలు మహిళలకు రాజకీయాల్లో రిజర్వేషన్లు, విద్యా,ఉద్యోగాలలో సరియైన ప్రాతినిథ్యం కల్పించడంతో పాటుగా,మహిళలకు ప్రత్యేకముగా విశ్వ విద్యాలయాలు,డిగ్రీ కాలేజీలు,జూనియర్ కాలేజీలు,గురుకుల పాట శాలలు, రెసిడెన్షియల్ పాఠశాలలు వంటి సౌకర్యాలు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు.కార్యక్రమంలో బీసీ సాధికారిత సంఘం అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు తూపూకారి సత్తయ్య, ఇళ్ళందుల వెంకటేష్,కౌన్సిలర్స్ మారం కుమార్,కొండ కనుకయ్య,కొండ నర్సయ్య, సంఘ నాయకులు గోపు బాలరాజు,కనపర్తి సుధాకర్, మైలార ము రాము,సి హెచ్.రామస్వామి గౌడ్,కుంభం రవీందర్, మ్యానా రాజేష్, చేను హేలపతి,ఉయ్యాల భూమయ్య,మంతెన దుర్గేష్,బర్గుపెల్లి రామస్వామీ లతో పాటుగా పలువురు సంఘ సభ్యులు పాల్గొన్నారు..

## వేములవాడ సీనియర్ కోర్టులో ఏజీపీగా బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్...



**వేములవాడ జనవరి 03 ( మన వార్త ప్రతినిధి)**
వేములవాడ సీనియర్ సివిల్ కోర్టు అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ (ఏజీపీ) గా శుక్రవారం బాధ్యతలు చేపట్టిన బొడ్డు ప్రశాంత్ కుమార్‌ను సీనియర్ సివిల్ జడ్జ్ లక్ష్మణాచారి, జూనియర్ సివిల్ జడ్జ్ జ్యోతిర్మయిలు అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏపీపీ గడ్డం లక్ష్మణ్, బార్ అసోసియేషన్ అధ్యక్షులు గుడిసె సదానందం, ప్రధాన కార్యదర్శి అవధూత రజనీకాంత్, న్యాయవాదులు నేరెళ్ల తిరుమల్‌గౌడ్, కే. విద్యాసాగర్‌రావు, రేగుల దేవేందర్, లింగాల నారాయణరావు, పురుషోత్తం, కిషోర్‌రావు, పొత్తూరి అనిల్‌కుమార్, పెంట రాజు, నేధురి అభిలాష్, బొడ్డు దేవయ్య, కందుల క్రాంతికుమార్, సుజాత, అన్నపూర్ణ, చంద్రిక తదితరులు పాల్గొన్నారు.

## కల్వకుర్తి మున్సిపల్ పరిధిలో జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం



**జనవరి 3 మన వార్త ప్రతినిధి**
కల్వకుర్తి మున్సిపాలిటీకి కేటీఆర్ గత ప్రభుత్వం లో మంజూరు చేసిన 10 కోట్ల టి యు ఎఫ్ ఐ డి సి నిధులలో భాగంగా 8 వ వార్డులో శిశుమందిర్ విద్యాలయం ముందు జరుగుతున్న అభివృద్ధి పనులను పరిశీలించిన కల్వకుర్తి మున్సిపల్ చైర్మన్ ఎడ్మ సత్యం అదేవిధంగా పనులను నాణ్యతగా మరియు త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలోవైస్ చైర్మన్ షాహెద్ , నాయకులు ముజ్జు, మరోజు మధు, బాలయ్య, శేఖర్, ఖాదర్, గోపాల్, సూరి, నగేష్ గౌడ్, బస్వయ్య, పడకంటి శివ,మొహ్మద్, మరియు కాలని వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## సైదాపూర్ మండల కేంద్రంలో ఘనంగా సావిత్రిబాయి పూలే 194వ జయంతి



**సైదాపూర్ జనవరి:-03 (మన వార్త ప్రతినిధి రాజ్ కుమార్ కొరిమి)**
సావిత్రిబాయి పూలే జయంతి పురస్కరించుకొని సైదాపూర్ మండలంలో శుక్రవారం రోజు అంగన్వాడి సెంటర్ 3 నందు సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలవేసి జయంతిని ఘనంగా జరిపారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ తాళ్లపెల్లి రమ కు కాంగ్రెస్ నాయకులు విధ్వాన్ రెడ్డి శాలువతో సన్మానం చేసి పిల్లలకు స్వీట్ పంచారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జనవరి 3.వ తేదీని 'మహిళా టీచర్స్ డే'గా నిర్వహించడం సావిత్రిబాయి పూలే జయంతిని ఇప్పటికే జాతీయ మహిళా ఉపాధ్యాయ దినోత్సవంగా నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే అని , మహిళలు చదువుకుంటేనే ఆ ఇంటికి వెలుగు అని చాటిన మొదటి మహిళ సావిత్రిబాయిపులే అని, సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా నిలబడి దేశంలో మొదటి మహిళా పాఠాశాలకు పునాదులు వేశారని వారి సేవలను స్మరించుకున్నారు. కార్యక్రమంలో నాయకులు, ఖమ్మం రమేష్, బోనగిరి అనిల్, మహిళలు, పిల్లల, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

### ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ క్యాలెండర్ ఆవిష్కరణ ముఖ్యఅతిథిగా పాల్గొన్న

## భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్




**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 ( మన వార్త ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**
కొత్తగూడెం జిల్లా కోర్టులో ఈరోజు ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ ఎల్పి ఏ ) క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీ పాటిల్ వసంత్ గారు ముఖ్య అతిథిగా హాజరై క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసంగించిన ఆయన మాట్లాడుతూ, "మహాత్మ పూలే మరియు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ గారి ఆలోచనలు ఈ సంస్థకు పునాది. సమాజంలో ప్రతి వ్యక్తి స్వేచ్ఛ, సమానత్వం, గౌరవానికి అర్హుడు. ఐఎల్పీఏ ఈ విలువలను సమాజంలో విస్తరించేందుకు పాటుపడుతోంది. జనవరి 3న విద్యా తల్లి సావిత్రిబాయి పూలే గారి జయంతిని పురస్కరించుకుని ఈ కార్యక్రమం నిర్వహించడం ఎంతో ప్రాశస్త్యమైంది. ఇది వారి విద్యా విప్లవానికి ఇచ్చే గొప్ప గౌరవం" అని పేర్కొన్నారు.బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ లక్కినేని సత్యనారాయణ గారు మాట్లాడుతూ, "స్వేచ్ఛ, సమానత్వం, న్యాయబద్ధతను ప్రజల్లో చైతన్యం చేయడంలో ఐఎల్పీఏ అగ్రగామిగా ఉంది. రాజ్యాంగ పరిరక్షణకు ఈ సంస్థ స్ఫూర్తిదాయకంగా పనిచేస్తోంది. సమాజంలో అన్ని వర్గాల మనుషులు సమాన హక్కులు పొందాలన్న లక్ష్యంతో ఐఎల్పీఏ నిరంతరం ముందుకు సాగుతోంది" అని అభినందించారు.ఈ కార్యక్రమంలో న్యాయమూర్తులు శ్రీమతి భానుమతి , శ్రీ రామారావు , శ్రీమతి సాయి శ్రీ హాజరయ్యారు. అలాగే, ఐ ఎల్పి ఏ ప్రతినిధులు సీనియర్ న్యాయవాది వివి సుధాకర్ రావు , మహిళా న్యాయవాది భానుప్రియ , గాజుల రామ్మూర్తి , జే గోపికృష్ణ , బండ్ల రాజశేఖర్ గారు, నరసింహ చారి , సాదిక్ పాషా , మారపాక రమేష్ కుమార్ , వడ్లకొండ హరిప్రసాద్ , దొడ్డ సామంత్ , వై.వై. నాయుడు , అంకుష్ పాషా , రాధాకృష్ణ , జింక మన్మోహన్ , రామారావు తదితర సీనియర్ మరియు జూనియర్ న్యాయవాదులు, మహిళా న్యాయవాదులు పాల్గొన్నారు.

## ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో జిల్లా స్థాయికి మొలంగూర్ విద్యార్థి ఎంపిక



**శంకరపట్నం:జనవరి 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**
శంకరపట్నం మండలం కేశవపట్నంలో శుక్రవారం నిర్వహించిన మండల స్థాయి ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో మొలంగూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న విద్యార్థి ఎం, చరితేశ్ ఉపన్యాస పోటీల్లో పాల్గొని మండల స్థాయిలో ద్వితీయ బహుమతిని గెలుచుకొని ఈనెల 18న జరిగే జిల్లా స్థాయి పోటీకి అర్హత సాధించాడు. ఈ సందర్భంగా కేశవపట్నం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బి, సుభాష్ చేతులమీదుగా ప్రశంస పత్రాన్ని అందుకున్నాడు.మండల స్థాయి పోటీలో మొలంగూర్ పాఠశాల విద్యార్థి ద్వితీయ బహుమతి గెలుచుకోవడం, జిల్లా స్థాయి జిల్లాస్థాయి పోటీలకు ఎంపిక కావడం పట్ల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కంకణాల నీరజ,ఆంగ్ల ఉపాధ్యాయులు శ్రీనివాసరావు దేశ్ ముఖ్ లు విద్యార్థి చరితేశ్ కు ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలు



**ఇల్లంతకుంట జనవరి: 03 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండల కేంద్రంలో ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మహిళా ఉపాధ్యాయ దినోత్సవం"ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సావిత్రిబాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ కె.దేవరాజం విద్యార్థిని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ,సావిత్ర బాయి పులే మహిళా విద్యకు ప్రాధాన్యం కల్పించి,మహిళా సాధికారతకు,అణచి వేతకు గురైన వర్గాల అభ్యున్నతికి తమ జీవితాన్ని త్యాగం చేశారని కొనియాడారు. సావిత్రిబాయి జయంతిని పురస్కరించుకొని. శుక్రవారం రోజున"మహళా ఉపాధ్యాయ దినోత్సవం" జరుపుకుంటున్నామని తెలిపారు. ఈ కార్యక్రమములో అధ్యాపక బృందం,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## గురుకుల పాఠశాల మహిళా టీచర్లకు ఘన సన్మానం



**గజ్వేల్ జనవరి 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గం చౌదర్ పల్లి లోని గురుకుల పాఠశాలలో శుక్రవారం సావిత్రిబాయి జయంతి సందర్భంగా సావిత్రిబాయి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు అనంతరం మహిళా టీచర్లకు శాలువాతో సత్కరించి ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పాల్గొన్న టీఎస్ ఎన్ ఫౌండేషన్ చైర్మన్, వర్గల్ మండల బిఆర్ఎస్ పార్టీ ఉపాధ్యక్షుడు తుమ్మ గణేష్ మాట్లాడుతూ భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రిబాయి చిరస్మరణీయులని వారి ఆశయ సాధన కోసం అందరూ కృషి చేయాలని మహిళ ఉపాధ్యాయుల దినోత్సవం పురస్కరించుకొని మహిళ టీచర్లకు చిరు సన్మానం చేయడం జరిగిందని అన్నారు ఈ కార్యక్రమంలో కేఎన్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ కడపల్ల నర్సింహారెడ్డి, చంటి,రోటరీ క్లబ్ చైర్మన్, సభ్యులు, అధ్యాపకులు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## మణుగూరు పతంగి షాపులలో చైనా మాంజా గుర్తించుట కొరకు తనిఖీలు



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా జనవరి 3 ( మన వార్తా ప్రతినిధి జక్కుల సంపత్ కుమార్ )**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఎస్పీ బి రోహిత్ రాజ్ ఐపీఎస్ ఆదేశాల మేరకు మణుగూరు డిఎస్పి వి రవీంద్ర రెడ్డి ఆధ్వర్యంలో మణుగూరు పోలీస్ స్టేషన్ సిబ్బంది ఈరోజు మణుగూరు పట్టణ పోలీసులు మణుగూరు పట్టణంలోని పతంగి షాప్స్ నందు చైనా మాంజా గుర్తించిన కొరకు తనిఖీ చేయడం జరిగింది చైనా మాంజాతో పతంగులు ఎగురవేయడం వల్ల ప్రాణహాని ఉన్నది చైనా మాంజా పతంగులు ఎగరవేసే సమయంలో మనిషి యొక్క మెడకు చేతులకు ఇంకా ఎక్కడైనా శరీర భాగాలు తగిలినచో ప్రాణహాని కలిగి అవకాశం ఉన్నది కావున మణుగూరు పట్టణంలో మరియు సబ్ డివిజన్ పరిధిలో పతంగి దుకాణం షాపుల్లో గాని ఎక్కడైనా కానీ ఈ చైనా మాంజాని అమ్మ వద్దని దుకాణదారులను హెచ్చరించడం జరిగినది మరియు కొనుగోలు చేయడం కానీ అమ్మడం కానీ చేయకూడదు అలా చేసిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకోబడును మణుగూరు డిఎస్పి వి రవీంద్ర రెడ్డి తెలియజేశారు

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే రసమయి



**ఇల్లంతకుంట జనవరి: 03 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలం తిప్పాపూర్ గ్రామానికి చెందిన బి.ఆర్.ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు మాజీ సర్పంచ్ బొల్లవేణి రమేష్ వారి తల్లి అనారోగ్యంతో మరణించగా శుక్రవారం మానకొండూరు మాజీ శాసన సభ్యుడు డాక్టర్ రసమయి బాలకిషన్ వారి కుటుంబాన్ని పరామర్శించి ప్రగడ సానుభూతి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లు రవీందర్ రెడ్డి,మండల బి.ఆర్.ఎస్ అధ్యక్షులు పల్లె నర్సింహారెడ్డి,బి.ఆర్.ఎస్ నాయకులు కేవిఎన్ రెడ్డి,చిలువేరి సంతోష్ రెడ్డి,రమేష్,శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఫీల్డ్ అసిస్టెంట్ సస్పెండ్..

**ఇల్లంతకుంట జనవరి: 03 ( మన వార్త ప్రతినిధి బొంగోని రాజు )**

రాజన్న సిరిసిల్ల జిల్లా ఇల్లంతకుంట మండలంలో సోమారంపేట గ్రామంలోని ఉపాధి హామీ పనులలో అవినీతి చేస్తూ,అడిగిన వారిని బెదిరిస్తున్నాడంటూ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకువెళ్లగా విచారణ చేపట్టి సోమారంపేట ఫీల్డ్ అసిస్టెంట్ నరసయ్య ను సస్పెండ్ చేసి నోటీస్ జారీ చేసిన జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి.

## గర్భిణీలు పోషకాహారం తీసుకోవాలి

**ఎంపీడీవో: గోల్కొండ కృష్ణ ప్రసాద్**



**శంకరపట్నం:జనవరి 03(మనవార్త ప్రతినిధి నేరెళ్ల సంతోష్)**గర్భిణులు నాణ్యమైన పౌష్టికాహారాన్ని తీసుకోవాలని ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ అన్నారు. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు శుక్రవారం కొత్తగట్టు అంగన్వాడి-1 లో శుక్రవారం సభ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎంపీడీవో గోల్కొండ కృష్ణ ప్రసాద్ హాజరయ్యారు. కన్నాపూర్ అంగన్వాడి-1లో నిర్వహించిన శుక్రవారం సభకు మండల వైద్యాధికారి గొట్టే శ్రావణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ప్రతి మంగళవారం,గురువారం కేశవపట్నం పిహెచ్సిలో జరిగే ఆరోగ్య మహిళ కేంద్రంలో అందరూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు సీజనల్గా దొరికే కూరగాయాలు,పండ్లని తినాలని పరిసరాల పరిశుభ్రత పాటించాలన్నారు. ఫ్రీ స్కూల్ సేవలు వినియోగించుకోవాలని కోరారు. అనంతరం అంగన్వాడి కేంద్రాలలో కరివేపాకు టమాట మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సన, శ్వేత,ఐసిఎస్ సూపర్వైజర్లు కవిత, స్రవంతి, హెల్త్ సూపర్వైజర్ అనిల్,సరోజిని, గ్రామ ప్రత్యేక అధికారి డాక్టర్ మాధవరావు, ఏఎన్ఎం లు సరోజన,రాణి, అంగన్వాడీ టీచర్లు భారతి,విజయ, రాజమణి,కాంత ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

## రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చెయ్యాలని ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో ప్రధాన రహదారిపై రాస్తారోకో



**వెంకటాపురం జనవరి 3 వెంకటాపురం**

వెంకటాపురం మండల కేంద్రంలో ఆదివాసి జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో 163 జాతీయ రహదారి పై రాస్తారోకో నిర్వహించడం సందర్భంగా ఆదివాసి సంఘాల నాయకులు పూనెం సాయి, ఉయిక శంకర్, కోర్స నరసింహమూర్తి,మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న రోడ్లు వెంటనే మరమ్మతు పనులు పూర్తి చెయ్యాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక వాజేడు వెంకటాపురం మండలాల అభివృద్ధి పనులు గాలికి వదిలేసారని,మంత్రి సీతక్క సొంత జిల్లాలో ఈ రెండు మండలాల అభివృద్ధి పనులు ఆగిపోవటం దారుణం అని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు,సీతక్క ములుగు జిల్లాలోని అన్ని మండలాలను పర్యటించి ఇప్పుడు అధికారంలోకి వచ్చాక ఈ రెండు మండలాలను గాలికి వదిలి వచ్చారని మండిపడ్డారు. వెంటనే రోడ్డు మరమ్మత్తు పనులు పూర్తి చేయాలని డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆర్ అండ్ బి అధికారి (ఎస్సి) వెంకటేశ్వర్లు సమాచారం తెలుసుకొని రాస్తారోకో చేస్తున్న ఆదివాసి సంఘాల దగ్గరికి వెళ్లి రోడ్డు మరమ్మత్తు పనులు త్వరలో పూర్తి చేస్తామని హామీ ఇవ్వడంతో రాస్తారో విరమించడం జరిగింది.

## కల్వకుర్తి ప్రభుత్వ జూనియర్ కళాశాలలోఘనంగా సావిత్రిబాయి పూలే194 వ జయంతి వేడుకలు




**జనవరి 3 మన వార్త ప్రతినిధి**

కల్వకుర్తి పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ రామిరెడ్డి అధ్యక్షతన భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులైన సావిత్రిబాయి పూలే 194 వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ సంఘసంస్కర్త ,రచయిత్రి, భారతదేశం మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయులు, అందరూ చదవాలి, మంచిగా ఎదగాలి అంటూ ఈ దేశ మహిళలకు అక్షరాలు నేర్పించిన చదువుల తల్లి సావిత్రిబాయి పూలే అని కొనియాడారు. సీనియర్ లెక్చరర్ సదానందం గౌడు మాట్లాడుతూ స్త్రీ విద్యా వ్యాప్తి కోసం మహిళల అభ్యున్నతి కోసం,1848 లో సుమారు 53 పాఠశాలలు ఏర్పాటు చేసి బడుగు బలహీన వర్గాలకు, ఉన్నత వర్గాలకు చెందిన మహిళలకు పలక బలపాలు పంచి ,బట్టలు ఇప్పించి బడికి పిలుపించుకోని అక్షర జ్ఞానం నేర్పించిన మహనీయులు సావిత్రిబాయి పూలే అన్నారు. ఈ దేశపు మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జరుపుకోవాలని నిర్ణయం తీసుకున్న తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపాల్.వేణు,రమాకాంత్,పరశురాం, రాజేష్, భీమేష్, బాలరాజ్, శ్రీనివాస్,లక్ష్మయ్య.లక్ష్మీకాంత్ ,నర్సింహులు ,శ్రీనివాస్ మొదలగువారు పాల్గొన్నారు

## అనంతరావుపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరం



**గజ్వేల్ జనవరి 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో జిల్లా పశువైద్య, పశుసంవర్ధక శాఖ వారి సహకారంతో గజ్వేల్ మండలం అనంతరావు పల్లి గ్రామం లో శుక్రవారం ఉచిత పశు వైద్య శిబిరం నిర్వహించి పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు ఈ సందర్భంగా డాక్టర్ రాంజీ డాక్టర్ రాజిరెడ్డి గోపాలమిత్ర గౌరీ శంకర్ మాట్లాడుతూ పశువులను జాగ్రత్తగా చూసుకోవాలని, పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో పశువులకు వైద్యం అందజేయడం జరుగుతుందని పాడి రైతులు, జబ్బు చేసిన పశువులను పశువుల డాక్టర్లకు చూపించాలని కోరారు,ఉచిత పశు వైద్య శిబిరం విజయవంతం చేయడానికి సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ నిహాల్ రెడ్డి సింగాటం పశు వైద్యశాల డాక్టర్, వి.ఏ. కిరణ్, వి.ఏ. మహేందర్, గోపాలమిత్ర సూపర్వైజర్,భాస్కర్ గౌడ్, ఓఎస్ శంకర్, మహేందర్, యాదగిరి, మల్లేష్, పాడి రైతులు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ వర్గీకరణ తీవ్రంగా వ్యతిరేకిస్తున్న....



**-లక్షెట్టిపేట మండల అధ్యక్షులు: గరిసే రవీందర్..**

**లక్షెట్టిపేట జనవరి 3 (మన వార్త)**

ధు చారి) రాజ్యాంగ విరుద్ధమైన షెడ్యూలు కులాల ఉప వర్గీకరణను వ్యతిరేకిస్తున్నామని లక్షెట్టిపేట మాల మండల అధ్యక్షులు గరిసె రవీందర్ కోరారు రాజ్యాంగ స్ఫూర్తి కి వ్యతిరేకంగా 341 ఆర్టికల్ ను భంగం కలిగించే విధంగా రాష్ట్రాల్లో చేసే వర్గీకరణ తీవ్రంగా ఖండించారు ఈ కార్యక్రమంలో పట్టణ అధికార ప్రతినిధి మినుముల శాంతి కుమార్, మాజీ జిల్లా అధ్యక్షులు గుత్తికొండ శ్రీధర్, మండల కార్యదర్శి బైరం రవి, జిల్లా కార్యదర్శి వేముల ప్రేమ్ సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలోసావిత్రిబాయి పూలే జయంతిని, మహిళా ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు



**గజ్వేల్ జనవరి 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణం స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల నందు మహిళా సాధికారిక విభాగం కన్వీనర్ డాక్టర్ సుజాత మహిళ ఉపాధ్యాయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరిగింది. ప్రభుత్వం సావిత్రిబాయి పూలే జయంతిని మహిళా ఉపాధ్యాయ దినోత్సవం గా జనవరి మూడున అధికారికంగా ప్రకటించడంతో మహిళా అధ్యాపకులు ఆనందం వ్యక్తం చేశారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ అనిత అబ్రహం మాట్లాడుతూ విద్యార్థులు అందరూ సావిత్రిబాయి పూలేను ఆదర్శంగా తీసుకొని విద్యతో పాటుగా అన్ని రంగాలలో ముందుకు వెళ్లాలని సూచించారు. అకాడమిక్ కోఆర్డినేటర్ చరిత్ర ఉపన్యాసకులు డాక్టర్ జయరాజ్ మాట్లాడుతూ సావిత్రిబాయి పూలే ఎదుర్కొన్న అవమానాలు బాల్యం యశ్వంత్ రావు అనే బాలుడిని దత్తత తీసుకోవడం గురించి సవివరంగా వివరించారు. అలాగే స్టాఫ్ క్లబ్ సెక్రటరీ డాక్టర్ వీరయ్య మాట్లాడుతూ సాంఘిక దురాచారాలను ఏ విధంగా మట్టు పెట్టింది అనేటటువంటి విషయాలను వివరించారు. మహిళా సాధికారిక విభాగాధిపతి డాక్టర్ డి.సుజాత సావిత్రిబాయి పూలే గురించిన విషయాలను క్షుణ్ణంగా వివరించారు. ఆంగ్ల ఉపన్యాసకురాలు డాక్టర్ శోభ రాణి మాట్లాడుతూ వివక్షతను ఎదుర్కొని ఏ విధంగా స్ఫూర్తిగా నిలిచిందో తెలియజేశారు. మహిళా అధ్యాపకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కమలా క్రిస్టియాన, డాక్టర్ శ్రీలత, ఐక్యూఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఎంఎం లక్ష్మి, అధ్యాపకులు, అధ్యాపకేతర బృందం, విద్యార్థినిలు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## చదువుల తల్లి సావిత్రిబాయి పూలే నేటి సమాజానికి ఆదర్శప్రాయురాలు



**జనవరి 3 మన వార్త ప్రతినిధి**

మాజీ జడ్పీటీసీ దశరథ్ నాయక్. కడ్తాల్ మండల కేంద్రంలో బడుగు బలహీన వర్గాల మహిళలకు చదువనే ఆయుధాన్ని పరిచయం చేసిన స్ఫూర్తి ప్రదాత ఆదర్శమూర్తి సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఆమె విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించిన కడ్తాల్ మండల బిఆర్ఎస్ నాయకులు మండల మాజీ జెడ్పిటిసి ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దశరథ్ నాయక్ మండల పార్టీ అధ్యక్షులు కంబాలపల్లి పరమేష్ , మాజీ వైస్ ఎంపీపీ ఆనంద్, పట్టణ అధ్యక్షులు కడారి రామకృష్ణ మాజీ రైతు కోఆర్డినేటర్ మంగళపల్లి నరసింహ. మాజీ ఏఎంసి డైరెక్టర్ నాయక్ లయక్ అలీ, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ సేవ్య నాయక్ మాజీ ఉపసర్పంచ్ పాండు నాయక్, బిఆర్ఎస్ పార్టీ పట్టణ యూత్ వింగ్ అధ్యక్షులు కొప్పు కృష్ణ కాలె శ్రీను, శ్రీకాంత్, జంగయ్య రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## రైల్వే లైన్ పై ఫుట్ పాత్ వంతెన ఏర్పాటు చేయాలి..



**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):** జమ్మికుంట లోని కొత్త రైల్వే లైన్ పై ఫుట్ పాత్ వంతెన ను ఏర్పాటు చేయాలని స్థానికులు అధికారులకు వినతిపత్రం అందజేశారు. జమ్మికుంటలో నూతనంగా ఏర్పాటు ఏర్పాటు చేసిన రైల్వే లైన్ పై ఫుట్ ఫాత్ వంతెన సౌకర్యం లేనందున జమ్మికుంట పరిసర ప్రాంతాల నుండి వచ్చే 50 గ్రామాల ప్రయాణికులు రైల్వే స్టేషన్ పరిసర ప్రాంత ప్రజలు, కొత్తపల్లి గ్రామ ప్రజలు జమ్మికుంటకు రాకపోకలకు ప్రమాదకరమైన పరిస్థితి ఏర్పడిందని, పట్టాలు దాటుతుండగా ప్రమాదాలు జరిగి పలువురు ప్రాణాలు కోల్పోయారని, ఈ సమస్య పరిష్కారానికై రామగుండం దక్షిణ మధ్య రైల్వే ఏడిఈఎన్ అధికారికి రైల్వే బోర్డు మెంబర్ అనుమాస శ్రీనివాస్ కు శుక్రవారం స్థానికులు వినతి పత్రం అందజేశారు. నూతన లైన్ పై వంతెన ఏర్పాటు చేయాలి కోరారు. ఈ కార్యక్రమంలో దూడం శ్రీనివాస్, ఎలుగూరి రమేష్, తదితరులు ఉన్నారు.

## కలెక్టర్ ని కలిసిన శ్రీకాంత్ రావు



**గజ్వేల్ జనవరి 03(మన వార్త ప్రతినిధి జీ మురళి)**

సిద్దిపేట జిల్లా కలెక్టర్ మనో చౌదరి ని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన పిసిసి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు. ఈ కార్యక్రమంలో పిసిసి ప్రచార కార్యదర్శి నాయిని యాదగిరి ములుగు మండల్ అధ్యక్షుడు శ్రీనివాస్ గుప్తా గజ్వేల్ మండలం అధ్యక్షుడు మల్లారెడ్డి తిగుల్ మాజీ సర్పంచ్ భాను ప్రకాష్ రావు పాల్గొన్నారు.

## 'రాజా సాబ్' చెప్పిన టైమ్ కే వస్తాడా..?



పాన్ ఇండియా ప్రభాస్‌తో సినిమా చేయడానికి బడా బడా డైరెక్టర్స్ వెయిట్ చేస్తున్నారు. బాలీవుడ్ స్టార్ డైరెక్టర్ రాజ్ కుమార్ హిరాణీ సైతం ప్రభాస్‌తో సినిమాకు చేయడానికి ట్రై చేస్తున్నాడు. సౌత్ స్టార్ డైరెక్టర్ శంకర్ కూడా కరోనా సమయంలో ప్రభాస్‌తో చర్చలు జరిపాడు. కానీ కుదరలేదు. అలాంటిది దర్శకుడు మారుతి మాత్రం ప్రభాస్‌తో జాక్ పాట్ కొట్టేశాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ ఈ సినిమాను భారీ బడ్జెట్ పై నిర్మిస్తోంది. ఈ సినిమాతో వింటేజ్ డార్లింగ్‌ను చూపిస్తానని చెబుతున్నాడు మారుతి. అందుకు తగ్గట్టే ఇప్పటి వరకు వచ్చిన ఫస్ట్ లుక్, మోషన్ పోస్టర్స్ అదిరిపోయాయి. అయితే ఈ సినిమా అనుకున్న సమయానికి రిలీజ్ అవుతుందా లేదా అనేదే ఇప్పుడు అందరి డౌట్. 2025 ఏప్రిల్ 10న రాజాసాబ్‌ను రిలీజ్ చేస్తామని గతంలోనే ప్రకటించారు మేకర్స్. కానీ గ్రాఫిక్స్ వర్క్ డిలే కారణంగా పోస్ట్ పోన్ అయ్యే ఛాన్స్ ఉందనే టాక్ ఉంది. అదే తేదీన స్టార్ బాయ్ సిద్ధు జొన్నలగడ్డ నటిస్తున్న 'జాక్' మూవీని రిలీజ్ చేస్తామని అనౌన్స్ చేయడం రాజాసాబ్ వాయిదాకు మరింత బలాన్నిచ్చింది. కానీ రీసెంట్‌గా రాజా సాబ్ షూటింగ్ పగలు, రాత్రి తేడా లేకుండా శరవేగంగా జరుగుతోంది, దాదాపు 80 శాతం పూర్తయింది, పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు వేగంగా జరుగుతున్నాయని మేకర్స్ తెలిపారు. రాజా సాబ్ టాకీ పార్ట్ కంప్లీట్ అయినట్లుగా తెలుస్తోంది. కేవలం నాలుగు సాంగ్స్ మాత్రమే పెండింగ్ ఉన్నాయట. అవి కూడా త్వరలో పూర్తి చేసి అనుకున్న సమయానికి సినిమా రిలీజ్‌కు పక్కాగా ప్లాన్ చేస్తున్నారట. కాబట్టి రాజాసాబ్ వాయిదా పడే ఛాన్స్ లేదని అంటున్నారు.

## ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు



**–డిప్యూటీ డి ఎం హెచ్ ఓ హుజురాబాద్ ప్రైవేట్ ఆస్పత్రుల పరిశీల...**

**జమ్మికుంట, జనవరి 03( మన వార్త ప్రతినిధి):**

ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని డిప్యూటీ డి ఎం హెచ్ ఓ చందు హెచ్చరించారు. జమ్మికుంట పట్టణంలోని ప్రైవేట్ ఆస్పత్రుల రిజిస్ట్రేషన్ కోసం దరఖాస్తు చేసుకున్న లలిత డెంటల్, బిట్లాస్ డెంటల్, మమత డెంటల్, పి ఆర్ కె డెంటల్, దుర్గ మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రులను డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ చందు శుక్రవారం పరిశీలించారు. పరిశీలన లో భాగంగా ప్రభుత్వ నిబంధనలు ప్రకారం అనుమతి పత్రాలను వార్డులను మరియు రోగులకు కు అందిస్తున్న సేవలు వారికి కల్పిస్తున్న సౌకర్యాలు గురించి ఆరాతీశారు. రోగులకు సరైన సౌకర్యాలు కల్పించాలని వారిని ఎటువంటి ఇబ్బందులకు గురి చేయరాదని ప్రభుత్వ నిబంధనలను అతిక్రమించకూడదని ప్రభుత్వ నిబంధనలకు లోబడి వైద్యం అందించాలని సూచించారు. ప్రభుత్వ రిజిస్ట్రేషన్ లేకుండా ఆస్పత్రులు నడిపిస్తే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ప్రభుత్వ నిబంధనలు అతిక్రమిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని ఆసుపత్రి ప్రతినిధులను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ శ్యాం నాయక్, డిస్ట్రిక్ట్ హెల్త్ ఎడ్యుకేటర్ పంజాల ప్రతాప్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.


## డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘ క్యాలండర్ ఆవిష్కరణ



**ఇల్లందకుంట,జనవరి 03( మన వార్త ప్రతినిధి):**

డిటి ఎఫ్. డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ ఉపాధ్యాయ సంఘ 2025 క్యాలెండర్ ను ఇల్లందకుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇల్లందకుంటలో మధ్యాహ్న భోజన విరామ సమయంలో ఉపాధ్యాయులు ఆవిష్కరించారు. జిల్లా అధ్యక్షులు ఆవాల నరహరి మాట్లాడుతూ సమగ్ర శిక్ష ఉద్యోగుల న్యాయపరమైనటువంటి డిమాండ్లను వెంటనే పరిష్కరించి వారికి స్కేల్ తో కూడిన వేతనాన్ని మంజూరు చేస్తూ రెగ్యులర్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అలాగే ఉపాధ్యాయ ఉద్యోగుల సమస్యలైనటువంటి పెండింగ్లో ఉన్న నాలుగు డిఏలు మరియు పిఆర్సి నీ వెంటనే ప్రకటించాలని, 317 ఉద్యోగుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, వారి స్థానికతను పరిశీలించి బదిలీ చేయాలని, భార్యాభర్తల ఉద్యోగులను వెంటనే ఒకే జిల్లాకు బదిలీ చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా కార్యదర్శి ఏ బూసి శ్రీనివాస్ మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయుల సమస్యలైన పి ఆర్ సి, పెండింగ్ లో ఉన్న డిఎలు,317 ద్వారా ఏర్పడిన ఉద్యోగుల సమస్యలు మరియు ఉపాధ్యాయుల సర్దుబాటు, సమగ్ర శిక్ష ఉద్యోగులు సమ్మెలో ఉన్న కారణంగా వారి స్థానంలో రెగ్యులర్ ఉపాధ్యాయులను సర్దుబాటు చేయడం అసమాంజసమైన ప్రక్రియ అని, సమగ్ర శిక్ష ఉద్యోగులను వెంటనే క్రమబద్ధీకరించి స్కేల్ తో కూడిన వేతనాన్ని ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఇల్లంతకుంట మండల డిటిఎఫ్. అధ్యక్షులు సిహెచ్. వేణు, ప్రధాన కార్యదర్శి ఎస్. సంపత్ మరియు డిటిఎఫ్ సీనియర్ కార్యకర్తలు ఎం. సమిరెడ్డి, జి. ప్రకాష్, బాలరాజు, జి అన్నపూర్ణ, జె రాధికారానీ, సిహెచ్. కౌసల్య, సిహెచ్ రామకృష్ణ, ఎం సుధాకర్, కే శంకర్, కె సత్యం, ఏ సురేష్, ఏం. మనోహర్ రెడ్డి, డి. ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు.

## విజయ్ సేతుపతి రిలీజ్ చేసిన యాక్షన్ మూవీ 'కోర' టీజర్




యాక్షన్ జానర్, పీరియాడిక్ డ్రామాతో వస్తున్న చిత్రాలకు ఇప్పుడు పాన్ ఇండియా వైడ్‌గా ఫుల్ డిమాండ్ ఏర్పడింది. ఇలాంటి తరుణంలోనే కన్నడ నుంచి మరో యాక్షన్ మూవీ రాబోతోంది. ఒరాటశ్రీ దర్శకత్వంలో సునామీ కిట్టి హీరోగా 'కోర' అనే చిత్రం తెరకెక్కుతోంది. ఈ చిత్రంలో చరిష్మా, పి.మూర్తి ప్రధాన పాత్రలను పోషించారు. శ్రీ లక్ష్మీ జ్యోతి క్రియేషన్స్, రత్నమ్మ మూవీస్ బ్యానర్ల మీద డా.ఎ.బి.నందిని, ఎ.ఎన్.బాలాజీ, పి.మూర్తి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఇది వరకు రిలీజ్ చేసిన పోస్టర్లు, గ్లింప్స్ కోర మీద అంచనాలు పెంచేశాయి. తాజాగా మక్కల్ సెల్వన్ విజయ్ సేతుపతి ఈ మూవీ టీజర్‌ను సోషల్ మీడియా వేదికగా రిలీజ్ చేస్తూ టీంకు అభినందనలు తెలిపారు. ఇక కోర టీజర్ చూస్తే రోమాలు నిక్కబొడుచుకోవాల్సిందే. హై ఇంటెన్స్ యాక్షన్ సీక్వెన్స్‌లతో సరైన పాన్ ఇండియన్ మూవీలా కోర తెరకెక్కింది. టీజర్‌లో చూపించిన విజువల్స్, కెమెరా వర్క్, ఆర్‌ఆర్, యాక్షన్ సీక్వెన్స్ మాస్ ఆడియెన్స్‌కు ఐ ఫీస్ట్‌లా ఉంటుంది. త్వరలోనే ఈ సినిమా రిలీజ్ డేట్‌ను మేకర్లు ప్రకటించనున్నారు. ఈ చిత్రానికి సెల్వం మాతప్పన్ సినిమాటోగ్రఫర్‌గా పని చేస్తుండగా.. బిఆర్ హేమంత్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. కె.గిరీష్ కుమార్ ఎడిటర్‌గా పని చేస్తున్నారు.